జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

బుధవారం | 9 | జులై | 2025 ◆ పేజీలు : 5

## ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు... పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి.



▪ మున్సిపల్ కార్మికుల తో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే.

**సత్తుపల్లి జూలై8 (ప్రజాజ్యోతి ):** మాజీ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పట్టణంలోని శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఆఫీస్ దగ్గర

మిగతా 2 లో...



# స్థానిక సంస్థల సన్నాక సమావేశం

▪ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలి...

▪ ప్రతి కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలకు అండగా ఉంటాము

▪ సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు: డాక్టర్ మట్టా రాగమయి

**పెనుబల్లి, జూలై 08 (ప్రజాజ్యోతి ):** పెనుబల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సన్నాక సమావేశ శంఖారావం కార్యక్రమాన్ని పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద తో పాటు ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక సంస్థల సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారి వారి గ్రామాల్లో బలమైన అభ్యర్థులను ఎటువంటి వర్గ విభేదాలు లేకుండా ఏకతాటిగా ఎన్నుకొని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అఖండ విజయంతో గెలిపించుకోవాలని రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్ట రాగమయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి, తుమ్మల, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల

మిగతా 2 లో...



# కార్పోరేట్ ప్లే స్కూల్స్ కు దీటుగా అంగన్వాడి స్కూల్స్

## మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక నగరపాలకంలో ఉన్న ఒక్కొక్క అంగన్వాడి స్కూళ్లను ప్రత్యేక శ్రద్ధతో కమిషనర్ అభిషేక్ అగస్త్య అభివృద్ధి చేస్తున్నారు,ఒకటో డివిజన్లోని అంగన్వాడి స్కూలు అందమైన పెయింటింగ్స్ తో, పిల్లల ఆట వస్తువులతో ఎంతో ఆనందంగా నడుస్తుంది. మంగళవారం కైకొండయగూడెంలో అంగన్వాడి స్కూల్లో సందర్శించి అక్కడ ఉన్న టీచర్స్ తో మాట్లాడి ఇంకా ఏమైనా కావాలా, పిల్లలుకు ఏం నేర్పిస్తున్నారు. పిల్లలకు ఇవ్వవలసిన డైట్ సమయానికి అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. రస్తోగి నగర్ లో ఉన్నటువంటి అంగన్వాడి స్కూల్ రూపురేఖలు కూడా మార్చారు.ప్రస్తుతం పనులు ముగింపు దశకు చేరుకుంటున్నాయి అన్నారు.

## ▪ గిరిజన బంజారాల సాంప్రదాయం పండుగ శీత్లా దాటుడు పూర్వ వైభవం

## ▪ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూక్య గోబ్రియా నాయక్

# ఘనంగా శీతుల పండగ

**నేలకొండపల్లి, జులై 8 ప్రజాజ్యోతి :** గిరిజన బంజారాల సంస్కృతి సాంప్రదాయాల సీత్లా పండుగను పెద్ద పూసాల కార్తె మొదటి మంగళవారం పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గిరిజనుల బంజారాల కట్టుబొట్టు వేషధారణలతో సంస్కృతి సంప్రదాయాలను అతి పవిత్రంగా ప్రకృతిని పూజించడం ప్రేమించడం బంజారాల ప్రత్యేకత అలాగే పండుగ సందర్భంగా పశువులను పూజించి ప్రతి సంవత్సరం పెద్ద పూసాల కార్తె మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శుభ ఒట్టిపడేలా సిత్లా పండుగ జరుపుకోవడం





▪ పోగొట్టుకున్న బ్యాగును ప్రయాణికుడికి తిరిగి అప్పగింత.

▪ డ్రైవర్ కి పలువురు అభినందనలు

# నిజాయితీ నిరూపించుకున్న ఆర్టీసీ డ్రైవర్

**బోనకల్, జూలై 08,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన సిహెచ్ హనుమంతరావు అనే ప్రయాణికుడు హైదరాబాదు నుండి మధిర కు వస్తున్న బస్సులో ప్రయాణిస్తూ తన బ్యాగ్ ను మర్చిపోయి బోనకల్ క్రాస్ రోడ్ లో బస్సు దిగి వెళ్ళిపోగా,బస్సు డిపో కు వెళ్లిన తర్వాత సీట్ లో ఉన్న బ్యాగ్ ను గమనించిన డ్రైవర్ వెంకటేశ్వర్లు బ్యాగ్ లో రెండు వేల రూపాయల నగదు,బంగారు నెక్లెస్,బంగారపు చైన్,బంగారపు చెవి దిద్దులు,మొబైల్ ఫోన్ ఉండగా సుమారు 10 లక్షలు విలువ చేసే బ్యాగును సదరు ప్రయాణికుడికి ట్రాఫిక్ ఇంచార్జ్ బి.వెంకటేశ్వర్లు, మధిర బస్టాండ్ కంట్రోలర్,ఎస్.కె.కాలేషా,సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో అందజేయడం జరిగింది.పొగోట్టుకున్న బ్యాగ్ ని తిరిగి అందజేసినందుకు డ్రైవర్ వెంకటేశ్వర్లు కు,డిపో మేనేజర్ డి.శంకర్రావుకు మధిర డిపో సిబ్బందికి సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలిపారు.నిజాయితీగా బ్యాగ్ ను అప్పజెప్పిన డ్రైవర్ కు పలువురు అభినందించారు.



## ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు... పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి.



(మొదటి పేజీ తరువాయి...)

ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిరుపేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పరిపాలన అందించారని అన్నారు. 108, ఆరోగ్యశ్రీ వంటి బృహత్తమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పరిపాలనలోనే అభివృద్ధి, సంక్షేమానికి నోచుకున్నారని తెలియజేశారు. ఆయన జయంతి వేడుకలు సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి కష్టాలు, నష్టాలు,ఎలా ఉన్నాయి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా,అండగా ఇక్కడ నేనున్నాను, రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి ఉన్నాడు, ఆ ధైర్య పడవద్దు లోకల్ గా అండదండ గా ఉంటాము ఎవరు ఎటువంటి ఇబ్బంది పడనవసరం లేదని అన్నారు. పారిశుధ్య కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు ,కమల్ పాషా,రఫీ,గఫర్,రామారావు షరీఫ, దూదిపాళ్ల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## పెనుబల్లి లో వైయస్సార్ 76వ జన్మదిన వేడుక



**పెనుబల్లి, జూలై 08 (ప్రజాజ్యోతి ):** పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించార. ముందుగా రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా మిగిలిపోతాయని, పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజాసంక్షేమమే విధానంగా ప్రభుత్వం నడవాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు వైఎస్సార్' అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పెద్దలు బొర్రా మల్లయ్యా, అన్నపూరెడ్డి సుంకయ్య, జన్నారెడ్డి నరసింహారెడ్డి, మేకతోటి కాంతయ్య, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, జిల్లెల్ల కృష్ణ ,మద్దెల వెంకన్న, చిలుకుబత్తుల చెన్నారావు, బొర్రా బాబు, వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల సన్నాక సమావేశం

(మొదటి పేజీ తరువాయి...)

ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా మరియు సత్తుపల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటివరకు సుమారు 800 కోట్లు నిధులు సమకూర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేను నా భర్త ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని, అందరితో కలిసి మెలిసి కష్ట సుఖాల్లో తోడుగా ఉంటున్నామని, మా గెలుపుకి ఏ విధంగా సహకరించి కష్టపడ్డారో, అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో కూడా మీ గ్రామాల్లో అభ్యర్థి గెలిపుకూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలని, ప్రతి 50 మంది ఓటర్లకు ఇన్చార్జిలు వేసుకొని ప్రతిరోజు అనుక్షణం గమనించాలని పలు సూచన తెలియజేసారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆనాడు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు అమలు



చేయడంతో ప్రజల్లో ఎంతో ఆనంద ఉత్సాహాలు నడుస్తున్నాయి. ఈ రాష్ట్రంలో రైతు సోదరులు మహిళలు, విద్యార్థులు, విద్యావంతులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు, యువత సంతోషంగా ఆనందంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే మనకు శ్రీరామరక్ష అని ప్రతి పల్లెల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలా ఎగరాలని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అందరి నిర్ణయం మేరకు ఎన్నికైన తర్వాత ఎవరైనా కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారు అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసినట్లైతే పూర్తి సమాచారం తీసుకున్న తర్వాత వారిని పార్టీ నుంచి బహిష్కరించి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మట్టా దయానంద్ తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దివంగత ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నాయుకులు సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్, కల్లూరు ఏయంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఏయంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, గిద్దంగుల చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, పీసీసీ జనరల్ సెక్రటరీ నూతి సత్య నారాయణ, ఎక్స్ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, యస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సౌజన్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్, సీనియర్ నాయకులు వడ్డే నారాయణ, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ అంజని, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, యన్ ఎస్ యూ ఐ సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శీతుల పండగ

(మొదటి పేజీ తరువాయి...)

ఆనవైతి ఈ పండుగ గిరిజనులు తాము జరుపుకునే పండుగలు మొదటి పండుగ శీతల పండుగ కావడం విశేషం ..



### పండుగ సారాంశం:

పూర్వం గిరిజనులు బంజారా లు ఎక్కువ సంఖ్యలో పశుసంపదలను కలిగి ఉండి వ్యవసాయ జీవన ఆధారంగా జీవించేవారు అందుకే వారు పశువులను ఊరికి పచ్చగా ఉండే దూరప్రాంతాలకు మేకలను గొర్రెలను తీసుకువెళ్లి ఆయా ప్రాంతాలలో గూడెం ఏర్పాటు చేసుకుని జీవనం సాగించేవారు వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల పచ్చగా ఉండాల్సిన ప్రాంతాలు ఒకసారిగా మార్పు సంచరించుకోవడంతో పశువులను వివిధ రోగాలు వచ్చేవి ఇలా రోగాలు బారిన పడిన పశు సంపద రోజురోజుకీ తగ్గిపోవడంతో తండావాసులు తల్లడిల్లిపోతున్న నేపథ్యంలో ఒకరోజు రాత్రి తాండ పెద్ద కు ఏడుగురు దేవతలు కలలోకి వచ్చారు ఆ ఏడుగురి దేవతలలో చిన్నదైనా శిత్లా భవాని ప్రత్యక్షంగా కలలోకి వచ్చి తనను ప్రత్యేకించి పూజించి జంతుబలి చేస్తే రోగాల బారిన పడి చనిపోతున్న పశు సంపదను కాపాడుతానని చెప్పి అదృశ్యమైంది మరునాటి నుండి ఆ తండా పెద్ద తండాలోని ప్రజలందరికీ ఒక దగ్గర కూర్చోబెట్టి తన కలలో వచ్చిన సిత్లా భవాని వచ్చి చెప్పిన విషయాలను ప్రజల వివరించారు ఈ విధంగా బంజారాల బంజారాల పండుగ ప్రాచీనం నుంచి ఆచరణలో వచ్చింది

### సాత్ భవాని (ఏడుగురు దేవతలు) సిత్లా పండుగ :

పశువులు రోగాల బారిన పడి చనిపోతున్నప్పుడు పశుసంపదను కాపాడాలని కోరుతూ గిరిజన బంజారా సాత్ భవాని (ఏడుగురు దేవతలు) అయిన "మేరామా, తొల్జా, మంత్రాల్ , కేంకాళి, హింగ్లా, ద్వాల్లాగార్, సిత్లా, భవానీ లను (దేవతలను) పూజించడమే సిత్లా పండుగ

### సిత్లా పండుగ విధానం :

పెద్ద పూసల కార్తె మొదటి లేదా రెండవ మంగళవారం జరుపుకునే ఈ పండుగ గిరిజనుల ఇళ్లలో తాండకు సమీపంలో ఓ ప్రత్యేక దేవతల విగ్రహాలను ఏర్పాటు చేస్తారు ఏర్పాట్లు ఏడుగురు దేవత మూర్తుల విగ్రహాలను రాళ్ల రూపంలో వరుసగా క్రమంలో పేర్చి దేవత విగ్రహాలను ఎదురుగా లుంకాడియా విగ్రహాన్ని ఏడుగురు దేవతల వైపు చూసే విధంగా ఏర్పాటు చేస్తారు.

### కన్నెపిల్లలచే దేవతలకు నైవేద్యం :

సిత్లా భవాని విగ్రహాలకు జాజిరంగు పూసి మామిడి తోరణాలను దేవత మూర్తుల చుట్టూ కట్టి అలంకరిస్తారు పండుగకు ఒకే రోజు ముందు జొన్నలు పుప్ప ధాన్యాలు నానబెట్టి పండగ రోజు వండుతారు దీనిని గగ్రి అని వాసిడో అని అంటారు వండిన ఆ పదార్థాన్ని ముందుగా పెళ్లి కాని యువతల చేత దేవతలకు నైవేద్యం ప్రసాదం అందించే విధంగా యువతుల చేత అందిస్తారు గిరిజన వేషధారణలో పెద్ద ఎత్తున మేడ తాళాలతో మేకలతో గొర్రె పొట్టేలతో దేవతలకు బలివ్వడం కోసం తీసుకొస్తారు సిత్లా భవానీలకు (దేవతలకు) బంజారా గిరిజనుల పూజలో ఉంచి గొర్రెపోతులపై నీళ్లు పోసి జడిపి ఇస్తారు ఆ గొర్రెపోతులకు భవాని ముందు బలి ఇస్తారు గొర్రె మేకపోతులను బలి ఇచ్చి భవానీల ప్రతిభ నుంచి లుంకడియా ప్రతిమను వరకు నేలపై పరుస్తారు అనంతరం యువకులు చెంబులతో తెచ్చిన నీళ్లలో ఏడుగురు దేవతల ప్రతిమ తో పాటు లింకుడిగా ప్రతిమను జలాభిషేకం చేస్తారు ఇలా గిరిజన బంజరుల సాంప్రదాయ పండుగ దాటుడును ఘనంగా చేసి వారి సాంప్రదాయాలను విశ్వాసాలను మెరుగుపరుస్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూక్య గోబ్రియా నాయక్, కోటేశ్వరరావు, బికు నాయక్, తేజావత్తు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్, భూక్య గోబ్రియా, భూక్య గాంధీ, తేజావత్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వాసవి జన్మదిన సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ






**నేలకొండపల్లి, జూలై 8 ప్రజా జ్యోతి:** మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు, కోనాయిగూడెం మాజీ ఎంపీటీసీ, వాసవి క్లబ్ ఉమ్మడి జిల్లా ఆఫీసర్ రేగూరి వాసవి జన్మదిన సందర్భంగా వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మంగళవారం కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ నాయకులు రాయపూడి నవీన్, రేగూరి హనుమంతరావు, దోసపాటి శేఖర్, జెర్రిపోతుల సత్యనారాయణ, వంగ వీటి నాగేశ్వరరావు, బోయిన వేణు, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, యడవల్లి నాగరాజు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు నాగుబండి శ్రీనివాసరావు, కొత్తా కరుణ, తెల్లాకుల ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ లోనే పోడుదారుల మకాం

- వెనకకు తగ్గని ప్లాంటేషన్ బాధితులు
- పోడును సందర్శించిన ప్రజాసంఘాలనాయకులు



**కారేపల్లి, జూలై 08, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం మాణిక్యారము, ఎర్రబోడు, ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు నుండి బాధితులు వెనుకకు తగ్గటం లేదు. వారు ప్లాంటేషన్ పోడులోనే మకాం వేసి అధికారుల నిర్ణయం కోసం వేచిచూస్తున్నారు. ప్లాంటేషన్ పోడుపై ఫారెస్టు అధికారులు, ప్రజాప్రతినిధులు మభ్యపుచ్చి రోజులు గడపటం తప్ప ఏమి చేయక పోవ టంతో బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తున్న బాధితులను ఫారెస్టు అధికారులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్లాంటేషన్ పోడు వద్దకు ఫారెస్టు డివిజనల్ అధికారులు చేరుకోని బాధితులతో చర్చించారు. ప్లాంటే షన్ చుట్టు హక్కు పత్రాలు ఉన్న పోడు ఉందని వాటికి తమ భూములే రికార్డు లలో హద్దులుగా ఉన్నాయని ఎఫ్‌డీవోకు బాధితులు ఆధారాలు చూపారు. ప్లాంటేషన్‌కు కొంత భూమి ఇస్తే తమ సమస్య శాశ్వతంగా తీరుతుందని ఆశిస్తే ఫారెస్టు అధికారులు అసలుకే ఎసరు పెడుతున్నారని పూడు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎఫ్‌డీవో ఐదురోజుల గడువు కోరగా తాము రెండు రోజులు మాత్రమే ఆగుతామని, ప్లాంటేషన్‌లో ఏమి సాగు చేయమని తమకు న్యాయం జరగకుంటే ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తామని హెచ్చరించారు. రెండు రోజుల వరకు తాము ప్లాంటేషన్ పోడు వద్దనే ఉంటామని ఎలాంటి పను లు చేయమని ఎఫ్‌డీవోకు తెలిపారు. పోడును సందర్శించిన ప్రజాసంఘాల నాయకులు ప్లాంటేషన్ పోడు ను ప్రజాసంఘాల నాయకులు మంగళవారం సందర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, పండగ కొండయ్య, ఐనాల వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ, నాయకులు కరపటి లక్ష్మయ్య, ఎప్ఆర్‌సీ కమిటీ చైర్మన్ వజ్జా రామారావు లు ప్లాంటేషన్ పోడు వద్దకు చేరుకోని బాధితులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో పోడురైతులు రమేష్, అరుణ, మల్లమ్మ పాల్గొన్నారు.

## డివైడర్ల గ్యాప్ లో మొక్కలు నాటాలి

- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంగళవారం కమిషనర్ హార్టికల్చర్ అధికారి రాధికా, ఏఈ కుమారస్వామి తో కలిసి శ్రీశ్రీ సర్కిల్ నుండి ముస్తాఫానగర్ వరకు డివైడర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.గ్యాప్ ఫిల్లింగ్ శ్రీశ్రీ సర్కిల్ నుండి ముస్తాఫానగర్ వరకు ఉన్న అన్ని డివైడర్లలో గ్యాప్‌లను తక్షణమే మొక్కలతో నింపాలని ఆదేశించారు.వనమహోత్సవం 2025-26 లో భాగంగా కొన్ని చోట్ల భారీ వృక్షారోపణ కార్యక్రమాలు నిర్వహించాలనీ, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలనీ సూచించారు.సంబంధిత అధికారులంతా వెంటనే చర్యలు తీసుకుని పూర్తి వివరాలతో నివేదిక అందించలని అన్నారు.

## స్టేషనరీ సామాగ్రి అందించిన ప్రభుత్వ కళాశాల సిబ్బంది



**కల్లూరు జూలై 08(ప్రజా జ్యోతి):** స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రవేశపెట్టిన ఒక పలక బలపం పుస్తకం లో బాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కూతుంబాక శ్రీనివాస రావు,అధ్యాపకులు కలసి 101నోటుబుక్స్,60 పలకలు,10 బలపాలు బాక్సలు,100 పెన్సిల్స్ , స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుకి మంగళవారం అందించటం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిరుపేద విద్యార్థుల నుండి ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ దాతలు చైర్మన్ శ్రీవ్యాల్ ఒక కనిపించని దైవం లాగా ఆర్థికంగా చదువులకు ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదములు తెలిపారు.మా కళాశాలలో ప్రవేశ పెట్టిన అన్నపూర్ణ మధ్యాహ్న భోజన కార్యక్రమం సద్వినియోగం చేసుకొని 100% రిజల్ట్స్‌తో పాటు స్టేట్ ర్యాంక్ కూడా సాధించటం జరిగిందని తెలియచేయుటకు సంతోసిస్తున్నామన్నారు.అలాంటి స్ఫూర్తి ఫౌండేషన్‌కు మా వంతు సహాయంగా ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం ఒక స్ఫూర్తి దయాక కార్యక్రమానికి అందరు సహకరించాలని ఈ నోటుబుక్స్ మా వంతుగా అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కువ్వారపు శ్రీనివాసరావు,షకీలా భాను,కోట కిరణ్ కుమార్, రమాదేవి, మేక రాజేష్, ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు,జల్ది రామకృష్ణ పాల్గొన్నారు.ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన ప్రభుత్వ కళాశాల అధ్యాపకులకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**తల్లాడ, జులై 8 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, షేక్. యాకూబ్ పాషా ఆధ్వర్యంలో అన్నారుగూడెంలో ప్రధాన రహదారి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సాయిబాబా దేవాలయం పక్కన ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద పేద విద్యార్థుల సమక్షంలో జయంతి వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి సత్యవతి దంపతులు కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ, 108, 104, రైతు రుణమాఫీ తదితర మహోత్తరమైన పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుంది1న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగుల రాఘవ, కోసూరు రామారావు, పడాల లక్ష్మణరావు, బయ్యారపు నరసింహారావు, ఇండ్ల రంగ, తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డి సేవలు మరవలేనివి



**నేలకొండపల్లి, జులై 8 ప్రజా జ్యోతి :** దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి సేవలు మరవలేనివి అని కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు పేర్కొన్నారు. మండలం లోని మోటాపురంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహంకు పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఆరోగ్య శ్రీ ద్వారా అనేక పేదల ప్రాణాలను కాపాడారని అన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఫీజు రియింబర్స్మెంట్ పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య, బెల్లం శ్రీనివాసరావు. చావా కృష్ణమూర్తి, లక్ష్మణ్, చంటి, కృష్ణమూర్తి, చావా కోట య్య, కోటేశ్వరరావు, హనుమంతరావు, ప్రభాకర్రావు, టీడీపీ నాయకులు భాగం మురళీ, తెలంగాణ ఉద్యమ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయ భవనం లో పత్రికా విలేకరుల సమావేశం జరిగినది.ఈ సమావేశం లో ప్రైస్ డిఫిడిన్సి పేమెంట్ స్కీం (పీడీపీస్) విధానం గురించి తెలియజేశారు .ఈ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఆదిలాబాద్,వరంగల్ జిల్లాలా వ్యవసాయ మార్కెట్లలో అమలు చేయుచున్నారు. ఈ విధానాన్ని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో కూడా అమలు చేయాలని ఈ విధానం వల్ల రైతులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రైతులకు మేలు జరుగుతుందని వ్యాపారస్తులకు మంచిగా ఉంటుందని తెలియజేసినారు.వ్యవసాయ మార్కెట్ లో చిన్న,సన్నకారు రైతులు అమ్ముకోవడానికి అనువుగా ఉంటుందని దీనిని రాష్ట్ర ఆర్థి అసోసియేషన్ కూడా స్వాగతించిదని త్వరలోనే వ్యవసాయ శాఖ మంత్రి ని కలిసి ఇట్టి విషయాన్ని తెలియజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య,కోశాధ్యక్షులు తల్లాడ రమేష్,దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు,కార్యదర్శి ముత్యం ఉప్పల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**రఘునాథపాలెం ప్రజా జ్యోతి :** కోటపాడు గ్రామం లో కాంగ్రెస్స్ పార్టీ కమిటీ నూతన గ్రామ కమిటీని మంగళ వారం ఏకగ్రీవంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ నాయకులు షేక్ ఆరీఫ్ , కాటిని బిక్షం, బండి రామ,నరేష్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు: కాటినేననే, భిక్షమయ్య,అధ్యక్షులు కొంగర నరేష్,ఉపాధ్యక్షులు కామునిసామెలు, బరిగేల ఉపేందర్,ప్రధాన కార్యదర్శి,షేక్ నాగులు మీరా, యూత్ అధ్యక్షులు,షేక్ కుదా షరీఫ్,ప్రచార కమిటీ షేక్. జానీ బి.రమేష్,సోషల్ మీడియా ఇన్చార్జి షేక్.సైదులు,గౌరవ సలహాదారులు చలపతి రావు కొంగర ,మైనారిటీ సెల్ షేక్ ఆరీఫ్ & షేక్ జానీ,బీసీ సెల్టీ. వెంకన్న లింగయ్య, ఎస్సీ సెల్ టీ రాంబాబు,టీ. ప్రభాకర్,కార్యవర్గ సభ్యులు పిరయ్య,వెంకటేష్, భాస్కర్,కడియాల,మహేష్, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నానో యూరియాలో పోషక సామర్థ్యం ఎక్కువ

- తల్లాడ వ్యవసాయ అధికారి తాజుద్దీన్



**తల్లాడ, జులై 8 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండల పరిధిలో అన్నారు గూడెం గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, సత్తుపల్లి వి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నానో యూరియా పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, నానో యూరియా వాడకం వల్ల ఖర్చు తక్కువగాను పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందన్నారు. యూరియాతో పోల్చుకుంటే నానో యూరియా పోషక వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని అలాగే అన్నిరకాల సూక్ష్మపోషకాలు మొక్కకి అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు. అన్ని రకాల పంటలకు నానో యూరియా స్ప్రే చేసుకోవచ్చని తెలియజేశారు. పంట విత్తిన నెలరోజుల తరువాత నుండి పంట కాలంలో 20,40 రోజుల తరువాత నానో యూరియా స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్, ఏఈవో హసీనా, ఇఫ్కో డీలర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల మధ్య శ్యాంబాబు పుట్టినరోజు వేడుకలు అభినందనీయం

- ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ







**తల్లాడ(వైరా), జూలై 9 (ప్రజా జ్యోతి) :**వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడునూతల బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు జాల పుల్లారావు క్లబ్బుల కోశాధికారి ఉయ్యూ రి రామకృష్ణ గద్దె నీరజ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాస రావు జిల్లా కమిటీ సభ్యులు ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ కంటి హాస్పిటల్ లో ఉండ్రు శ్యాంబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాటూరుపేటకు చెందిన అనారోగ్యంతో మరణించిన అంబడిపూడి నాగరాజు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో వల్లపురంకు చెందిన ఎండ్రాతి మంగయ్య పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్ సభ్యులందరూ తమ తమ పుట్టినరోజులు పెళ్లిరోజుల సందర్భంగా నిండు మనసుతో సేవా కార్యక్రమాలు చేపట్టాలని తద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి లయన్స్ సభ్యులందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా మహిళా సెలబ్రేషన్ కోఆర్డినేటర్ ఉండ్రు వరలక్ష్మి, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, విజిటింగ్ జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, తల్లాడ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావుజిల్లా కమిటీ సభ్యులు నూకల ప్రసాదరావు, గాట్ సభ్యులు కొల్ల రాంబాబు క్లబ్బు సహాయ కార్యదర్శి కట్ల సురేష్, ఏపూరి రాజారావు పాల్గొన్నారు.

# పేద ప్రజల సమస్యలే సిపిఐ ఎజెండా

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు
- హిందుత్వం ముసుగులో అభివృద్ధికి దూరం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు.






**కారేపల్లి, జూలై08, ప్రజా జ్యోతి:** పేద ప్రజల సమస్యలే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రధాన ఎజెండా అని శత వసంతాలు జరుపుకుంటున్న ఎర్రజెండా స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలు నిర్మించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కోనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. మంగళవారం సింగరేణి మండల 17 వ మహాసభ మాదారం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు పాపినేని వెంకయ్య కప్పెర వేదాద్రి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కప్పెర వేదాద్రి స్థూపం నుండి మహాసభ ప్రాంగణం వరకు బారి ప్రదర్శన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా కోనమనేని సాంబశివరావు హాజరైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పోరాటాలకు నాయకత్వం వహించేదే కమ్యూనిస్టు పార్టీలే, అటువంటి కమ్యూనిస్టు పార్టీలను లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. అమాయక ఆదివాసీలను ఆపరేషన్ కాగారి పేరుతో ఎన్కౌంటర్లు చేయటం దారుణం తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు పార్టీలను విచ్ఛిన్నం చేయటం ఎవరి తరం కాదన్నారు, ప్రజలు ఐక్యంగా ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా కనుసైగల్లో కేంద్ర ప్రభుత్వాన్ని నడిపే విధానాన్ని వ్యతిరేకించాలన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ... హిందుత్వ ముసుగులో దేశం అభివృద్ధికి దూరమవుతుంది, రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి ఆ వర్గాలను విచ్ఛిన్నం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఇప్పటికే దేశంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకుని వచ్చి వాటిని అమలు చేసే ప్రయత్నం జరుగుతుందని, కార్మికులు కార్మిక వర్గం వారి కనీస హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని అందుకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం 47 మందితో మండల నూతన కౌన్సిల్ ఎన్నుకున్నారు. 17 మందితో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల కార్యదర్శిగా పాపినేని సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా బానోతు దళ్ సింగ్, చెన్నం శెట్టి బూసయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్ర బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, సిహెచ్ సీతామాలక్ష్మి, సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, ఏఐటియుసి డోలమైట్ మైన్స్ ప్రధాన కార్యదర్శి ఈరు నాయక్, గౌరవ అధ్యక్షులు కొల్లి వీరయ్య, సిపిఐ నాయకులు పాపినేని సత్యనారాయణ, చెన్నం శెట్టి భూషయ్య, బట్టు సంగయ్య, తాత వెంకటేశ్వర్లు, బొమ్మల కృష్ణ, మేదరమట్ల ప్రేమ్చంద్, పోతన బోయిన రవి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పాలేరు జులై 8 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం చింతల తండా దగ్గర ఉన్న డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర తన 76వ పుట్టిన రోజు వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్ అన్న చేయూత ట్రస్ట్ తెలంగాణ చైర్మన్ ఊడుగు సుధాకర్, మల్లిడి సత్యనారాయణ , సుబ్బారెడ్డి, బానోతు ఉపేందర్, నర్రా సీతారాములు, బానోతు లక్ష్మణ్, వాల్య, శంకర్ , మొగిలి సురేష్, పేరేల్లి రవి, ప్రభాకర్ మరియు గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మండల అధ్యక్షులుగా శీలం రామకృష్ణ యాదవ్ ఎన్నిక

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు

**పాలేరు జులై 8 ప్రజా జ్యోతి :**బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)కూసుమంచి మండల అధ్యక్షులు గా పాలేరు గ్రామానికి చెందిన శీలం రామకృష్ణ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం కూసుమంచి మండల కేంద్రము లో జరిగిన సమావేశం లో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ బహుజన సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి యువకులకు పార్టీ అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.పాలేరు అసెంబ్లీ లో 80 శాతం ఉన్నటువంటి బహుజనులు ఏకమై భవిష్యత్ లో పాలేరు ను కైవసం చేసుకోవాలని కేడర్ కు దిశానిర్దేశం చేశారు ఈ సమావేశం లో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు,పాలేరు అసెంబ్లీ ఇన్చార్జి బి.ఉపేందర్,అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్నెబోయిన రమేష్ యాదవ్,నాయకులు నల్లగట్టు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## తల్లి పేరుతో మొక్క నాటండి

- ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్: నంబూరి రామలింగేశ్వరావు



**పెనుబల్లి, జూలై 08 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని మండాలపాడు గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో పెనుబల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు బొర్రా నరసింహరావు ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు తల్లి పేరు మీద ఒక మొక్క నాటడం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరావు వివిధ రకాలైన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నంబూరు రామలింగేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుతో అమ్మ పేరుతో ప్రతి ఒక్కళ్ళు ఒక మొక్క నాటితే 150 కోట్ల మొక్కలు ఈ దేశానికి అందించిన వాళ్ళు అవుతారు అని, ప్రపంచం దేశాల అన్నిట్లోనూ భారతదేశం ఆకుపచ్చ వర్ణంలోకి వస్తుందని, పర్యావరణం వృద్ధి చెంది ఆక్సిజన్ సమృద్ధిగా ఉత్పత్తి అవుతుందని, పొల్యూషన్ తగ్గించడానికి దోహదపడుతుందని అన్నారు. కావున దయచేసి ప్రతి ఒక్కళ్ళు తమ విధిగా వారి ఇంటి వద్ద ఒక మొక్కను అమ్మ పేరుతో నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధు సూదన్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వడ్లమూడి సత్యనారాయన, మండల ప్రధాన కార్యదర్శిలు ఓరుగంటి రాము, నాగరాజు, ఉపాధ్యక్షులు భవానీ శంకర్, కొనకాల వెంకట స్వామి, బిసి మోర్చా మండల అధ్యక్షులు చెక్కిలాలా మ్యాంగేశ్వరావు, కార్యదర్శి కోటా సుధాకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ కాటిని శివ కృష్ణ, ఓరుగంటి శివ, నాగరాజు కార్యకర్తలు మరియు పాఠశాల పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళను కోటీశ్వరులుగా చేయడమే సీఎం లక్ష్యం:ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూలై8(ప్రజా జ్యోతి):** ఇందిరా మహిళా శక్తి సంబరాలను పట్టణంలోని ఐకెపి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చి దిద్దటమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు. భూ ప్రపంచంలో మహిళలకు మించిన శక్తి లేదని, కేవలం మహిళల కోసమే వడ్డీ లేని రుణాలను అందజేస్తూ,వారి అభివృద్ధిని ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని సంబరాల్లో తెలియజేశారు. డ్వాక్రా రుణాలను తీసుకొని ఒక యూనిట్ గా ఏర్పరచుకొని,ఎవరి కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా భవిష్యత్తు ప్రణాళికను సుస్థిరం చేసుకోవాలని,ఇతరులకు ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ దీపికలను వారు చేసే పని తీరుపై అభినందించారు. అభివృద్ధి ధ్యేయంగా అందరికీ అందుబాటులో ఉంటూ,ఏ సమస్య లేకుండా చూస్తాను అందుబాటులో ఉంటున్నాను,ప్రతి ఒక్కరూ ఆర్థికంగా నిలబడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ,ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు,ఆర్ ఐ జానిమియా,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, గఫర్, ఆంగోతు రామారావు, సీసీలు, గ్రామ దీపికలు, ఎన్ ఎస్ యు ఐ యూత్, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## సమాజ మార్పు వర్గ పోరాటాల వల్లె సాధ్యం

- సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్
- కమ్యూనిస్టు పార్టీల బలం నిర్మాణంలోనే ఉంది
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు
- స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలి
- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్. బషీరుద్దీన్



**తిరుమలాయపాలెం, జూలై 8 ప్రజా జ్యోతి :**సమాజం మారాలంటే, వర్గ పోరాటాల ద్వారానే సాధ్యం అవుతుందని, అందుకే వర్గ పోరాటాల మార్గాన్ని కార్యకర్తలు నాయకులు ఎంచుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ అన్నారు. స్థానిక గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం తిరుమలాయపాలెం మండల క్లాసుల రెండవ రోజు ఉదయం పూట క్లాసులో భాగంగా పార్టీ కార్యక్రమం క్లాసులు బండి రమేష్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జనతా ప్రజాస్వామ్య విప్లవాన్ని నిర్మించాలని, దానికి వ్యవసాయ కార్మికులు ఇరుసుగా పని చేయాలని కార్మికుల నాయకత్వం వహించాలని ఆయన అన్నారు. దీనికోసం కలిసి వచ్చే మిత్రులందరికీ కలుపుకొని వర్గ పోరాటం చేయాలని అని పిలుపునిచ్చారు. ఈ క్లాసుల సందర్భంగా రెండో పూట పార్టీ నిర్మాణం క్లాస్ లను ఎర్ర శ్రీనివాస్ రావు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీల బలం నిర్మాణంలో ఉందని, నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవాలని అని పిలుపునిచ్చారు. నిర్మాణం బలంగా ఉంటే పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ఆయన అన్నారు. పార్టీ నిర్మాణ ఐక్యతను సాధించేందుకు అందరు కృషి చేయాలని అని పిలుపునిచ్చారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా కొమ్ము శ్రీను వివరించగా ముగింపు ఉపన్యాసాన్ని షేక్ బసిరుద్దిన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేయాలంటే గ్రామాల్లో ఉధృతంగా ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. స్థానికంగా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకొని పోరాటాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పోరాటాలకు కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ క్లాసుల్లో పార్టీ మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వర రావు, పద్మనాభల సుధాకర్, వేగినాటి మంగతాయారు, సుగుణమ్మ, అల్లి యశోద, బింగి రమేష్, వర్షపాము వీరన్న, కొత్తపల్లి వెంకన్న, కొలిచలం స్వామి, నేరుసుల వెంకటేష్, వరుణ్, లింగస్వామి, పప్పుల ప్రసాద్, సైదులు, రాజశేఖర్, ఉపేందర్ రెడ్డి, వెంకన్న, లలిత, రాణి తదితరులు పాల్గొన్నారు.

## కన్న కూతురిని కడతేర్చిన కసాయి తల్లికి జీవిత ఖైదు

**బోనకల్,జూలై 08,(ప్రజాజ్యోతి):**వివాహేతర సంబంధంతో తన 11 ఏళ్ల కూతురిని హత్య చేసిన ఘటనలో ఇద్దరు నిందుతులకు జీవిత ఖైదు విధిస్తూ న్యాయమూర్తి యం.శ్రీనివాసరావు (ఏడిజి కోర్టు సత్తుపల్లి) తీర్పు చెప్పారు.వివరాల్లోకి వెళ్లితే ఖమ్మం జిల్లా బోనకల్ గ్రామానికి చెందిన పాలేపు సునీత (32 సం..) అనే వివాహిత తన మామ(భర్త తండ్రి)ఐనా పాలేపు నరసింహారావు (65సం)తో వివాహేతర సంబంధం పెట్టుకుంది.2022 ఫిబ్రవరి 8న ట్రాలీ డ్రైవర్ అయిన ఆమె భర్త హరికృష్ణ బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లో వీరిద్దరూ కలసి వుండగా పెద్ద కుమార్తె చూసింది. ఎలాగైనా అడ్డు తొలగించాలని ఉద్దేశ్యంతో పెద్దకుమార్తె మెడకు వైరు వేసి లాగారు.అనంతరం భర్తకు ఫోన్ చేసి పెద్ద కుమార్తె ఆరోగ్యం బాగలేదని చెప్పి 108 అంబులెన్స్లో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.అప్పటికే చనిపోయిందని డాక్టర్లు ధృవీకరించడంతో పోస్ట్ మార్టమ్ నిమిత్తం మార్చురికి తరలించారు.హాస్పిటల్ కి చేరుకున్న భర్త హరికృష్ణ కూతురు మెడపై నల్లగా కమిలినట్లు ఉండటంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో 2022 ఫిబ్రవరి 9న ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు వాస్తవాలు కనిపెట్టి పాలేపు సునీత, నరసింహారావులను అరెస్ట్ రిమాండ్ కు తరలించారు.కేసు పూర్వపరాలు,సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూ షన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఎస్.కె అబ్దుల్ పాషా వాదించారు. విచారణ అధికారులు సిఐ ఓ మురళి,ఎస్ఐ కవిత,కోర్టు కానిస్టేబుల్ బి.అరవిం ద్,కోర్టు లైజనింగ్ ఆఫీసర్,శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## యమర్పిఎస్ జండా ఆవిష్కరణ

- మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు
- కేక్ కటింగ్ మిఠాయిలు పంపిణీ



**పెనుబల్లి, జూలై 08 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రం వియ్యం బంజర్ రింగ్ సెంటర్ నందు యమర్పిఎస్ ఆవిర్భావ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వియ్యం బంజర్ యమర్పిఎస్ పట్టణ మండల కమిటీ అధ్యర్యం లో యమర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలికపోగు ప్రభు, మరకాల సామ్రాట్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, అఖిలపక్ష నాయకులు మందాడాపు అశోక్, బొర్రా నరసింహారావు, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, తాతారావు, కోట ప్రభాకర్, మరకల చంటి, మరకల వెంకీ, ఏసోభూ, చాలమల విఠల్, గాయం తిరుపతిరావు, డొక్కా దుర్గయ్య, లింగపోగు తిరుపతయ్య, మరకాల వెంకటేశ్వర రావు, గణేష్, పేర్ల మహేష్, యమర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ నూతన విద్యుత్ డివిజన్ కార్యాలయం కోరకు స్థల పరిశీలన

- ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ఆర్డి ప్రభాకర్



**బోనకల్,జూలై 08,(ప్రజాజ్యోతి) :**మండల కేంద్రంలోని బోనకల్ విద్యుత్ కార్యాలయంలో ఎన్పీడీసీఎల్ హెచ్ఆర్డి డైరెక్టర్ ప్రభాకర్ బోనకల్ కు నూతన విద్యుత్ డివిజన్ కార్యాలయము,అసిస్టెంట్ డివిజన్ కార్యాలయము, రెవిన్యూ కార్యాలయాలు, ఏర్పాటు చేయాలని ఎన్పీడీసీఎల్ అధికారులు స్థల పరిశీలన చేశారు,దీని ద్వారా అధికారులు ప్రజలకు దగ్గర ఉండటం వలన విద్యుత్ సమస్యలు త్వరగా తగ్గించవచ్చని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీనివాస చారి,వైరా డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు,వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్,బోనకల్ సబ్ ఇంజనీర్ హరి ప్రవీణ్,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు, రావినూతల లైన్ ఇన్స్పెక్టర్ నరసింహారెడ్డి,బ్రాహ్మణపల్లి అసిస్టెంట్ లైన్మెన్ రమేష్,బోనకల్ అసిస్టెంట్ లైన్మెన్ రాజేష్,పెద్దబీరవల్లి అన్మాడ్ తిరుపతిరావు,గార్లపాడు అసిస్టెంట్ లైన్మెన్ అర్జున్,గోవిందాపురం ఎల్ అన్మాడ్ రమేష్ పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్పవరం

- చెక్కుల పంపిణీలో పాల్గొన్నా కాంగ్రెస్ నాయకులు



**బోనకల్,జూలై 08,(ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో వివిధ అనారోగ్య కారణాల వల్ల ప్రవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది,లబ్దిదారులు మరీదు రమాదేవి 35000,ఎం రాములు 60000 వేలు,అల్లిక కాశయ్య 42,000 వేలు,ముంగి నాగేశ్వరి 25000 వేలు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు ఆలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు,మాజీ ఎంపీటీసీ పారా వెంకట మోహన్ రావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మరీదు వీరబాబు,ఆళ్లపాడు గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు వేల్పుల రమేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మరీదు రోశయ్య,బోనకల్ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాలసాని ఐతం,టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు బరకయ్య,కాంగ్రెస్ పార్టీ యాదవ సంఘం నాయకుడు మల్లాది లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిలివర్ చర్చ్ 10వ వార్షికోత్సవ వేడుకలు



**సత్తుపల్లి జూలై8(ప్రజా జ్యోతి):** పట్టణంలోని సిద్ధారం రోడ్డులో గల బిలీవర్స్ చర్చ్ 10వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఆలయంలో పాస్టర్ నందికోల యాకోబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ భక్తులు పాటలతోటి,ప్రార్థనలు చేసి కేకు కట్ చేశారు. అనంతరం చర్చిలో ఏర్పాటు చేసిన భోజనాలను అందరూ కలిసికట్టుగా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అనూష,కుమారి,జ్యోతి, మురళీకృష్ణ,సునీత తదితరులు పాల్గొన్నారు.